కైకలూరును పూర్వం కైంకర్యపురిగా వ్యవహరించేవారు. కొల్లేరు ప్రకృతి రమణీయతతో పాటు విదేశీ, స్వదేశీ పక్షుల కేరింతలతో ఎప్పుడూ ఈ ప్రాంతం కళకళలాడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా రామ్‌సర్ సైట్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో కొల్లేరు చిత్తడి నేలల ప్రాంతంగా గుర్తింపు పొందడం ప్రత్యేకత.



నియోజకవర్గ ముఖచిత్రం కైకలూరు

కొల్లేరు అందం..

కైకలూరు సొంతం

- ఆక్వా రంగంలో అగ్రగామిగా నియోజకవర్గం
- పెద్దింట్లమ్మ కొలువైన సుందర కొల్లేరు తీరం

కైకలూరు: కైకలూరు నియోజకవర్గం ఆక్వా ఉత్పత్తుల్లో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలుస్తోంది. రాష్ట్ర స్థూల జాతీయాదాయం(జీడీపీ)లో నియోజకవర్గంలోని కలిదిండి మండలం అగ్రస్థానంలో ఉండటం విశేషం.

నియోజకవర్గ రాజకీయ స్వరూపం

కైకలూరు నియోజకవర్గం 1952లో ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోట ఉండేది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత ఒక ఉప ఎన్నిక, ఒక ప్రత్యేక ఎన్నిక మినహా ఎన్నడూ గెలవని నియోజకవర్గాల్లో కైకలూరు ఒకటి. ఒక ఉప ఎన్నికతో సహా ఇక్కడ 16 సార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, కాంగ్రెస్ (ఐ) – 9 పర్యాయాలు, టీడీపీ 2, స్వతంత్రులు 3, బీజేపీ 1, వైఎస్సార్ సీపీ తరఫున ఒకరు విజయం సాధించారు. నియోజకవర్గంలో కనుమూరి బాపిరాజు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించగా, వీటిలో ఒకసారి స్వతంత్రుడిగా, మూడు పర్యాయాలు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. కాంగ్రెస్ తరఫున కమ్మిలి అప్పారావు 2, కాంగ్రెస్, టీడీపీ ఒకసారి, స్వతంత్రుడిగా మూడు పర్యాయాలు యెర్నేని రాజారామచందర్ గెలిచారు. 1952 మొదటి ఎన్నికల్లో కైకలూరు నుంచి గెలిచిన ఏపీ సుబ్రహ్మణ్యం తర్వాత గుడివాడ నుంచి ఎన్నికయ్యారు. కమ్మిలి అప్పారావు భార్య మంగతాయారమ్మ ఇద్దరూ ఎమ్మెల్యేలుగా పనిచేశారు. కమ్మిలి అప్పారావు కుమారుడు విఠల్‌రావు ఎమ్మెల్సీగా పనిచేశారు. కనుమూరి బాపిరాజు 1989 తర్వాత చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన రెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రి వర్గాల్లో పనిచేశారు. డిస్టిలరీల మంజూరు కుంభకోణంలో బాపిరాజు తన మంత్రి పదవి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన కామినేని శ్రీనివాస్ టీడీపీ, బీజేపీ పొత్తుల్లో భాగంగా టీడీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. పలు విమర్శలు ఎదుర్కొన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి జయమంగళ వెంకటరమణపై వైఎస్సార్ సీపీ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) విజయం సాధించారు. తర్వాత పరిణామాల్లో టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్న జయమంగళ వైఎస్సార్ సీపీలో చేరి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కాపు 5, రాజులు 5, కమ్మ 5, వడ్డీలు (బీసీ) 1 పర్యాయాలు ఎమ్మెల్యేలుగా పనిచేశారు.

కులాల వారీగా ఓట్లు గమనిస్తే..

నియోజకవర్గంలో మాల, మాదిగలు, ఎస్టీలు కలిపి 45,632 మంది ఉన్నారు. వీరిలో మాల 39,363 ఉండగా, మాదిగలు 5,469, ఎస్టీలు 800 ఓట్లు ఉన్నాయి. తర్వాత స్థానం కాపులు 34,500, ఇక వరుసగా గౌడ 24,900, యాదవ 21,300, వడ్డీలు 18,400, కుమ్మరులు 9,060, కమ్మ 8,000, రజకులు 7,600, కొప్పు వెలమ 7,000, రాజులు 6,200 ప్రధాన ఓటర్లుగా ఉన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 235 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఎస్సీ, వడ్డీల ఓట్లు ఎన్నికల్లో ప్రభావం చూపుతాయి.

నోరూరించే కొరమేను చేపల పులుసు



కొల్లేరు ప్రాంతం ఈ పేరు చెప్పగానే టక్కున గుర్తుకొచ్చేది కొల్లేరు కొరమేను చేపల పులుసు. సహజసిద్ధంగా కొల్లేరు సరస్సులో నల్లజాతి చేపలు లభిస్తాయి. వీటిలో కొరమేను, ఇంగిలాయి, నాటు గురక, మట్టగిడసలు వంటివి ఉంటాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఏకైక చిత్తడి ప్రాంతం

ప్రపంచ వ్యాప్తంగా రామ్‌సర్ సైట్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో కొల్లేరు ప్రాంతం చిత్తడి నేలల ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఏలూరు జిల్లాలో 77,134 ఎకరాల్లో కొల్లేరు అభయారణ్య ప్రాంతం విస్తరించి ఉంది. చిత్తడి నేలల ప్రాంతం కావడంతో అనేక జీవరాశులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నాయి. చేపల పరిశ్రమ అభివృద్ధి చెందడం, లక్షలాదిగా విదేశీ పక్షుల వలసలు రావడానికి చిత్తడి నేలల ప్రాంతమే కారణం. పెలికాన్ పక్షిని అటవీశాఖ బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తించింది.

పక్షి ప్రేమికుల స్వర్గధామం



పక్షి ప్రేమికుల స్వర్గధామంగా కొల్లేరు ప్రాంతం నిలుస్తోంది. కొల్లేరు విదేశీ, స్వదేశీ పక్షులు 180 రకాలు విహరిస్తుంటాయి. ప్రధానంగా కైకలూరు మండలం ఆటపాక పక్షుల విహార కేంద్రం రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఆసియా ఖండంలో అత్యధికంగా వలస పక్షులు పెలికాన్ ఆటపాకకు రావడంతో దీనికి పెలికాన్ ప్యారడైజ్‌గా నామకరణం చేశారు. పక్షుల కేంద్రంలో బోటు షికారు చేస్తూ పెలికాన్ పక్షుల కేరింతలను ఆస్వాదిస్తే జీవితంలో ఆ ఘట్టాన్ని మరిచిపోరు. సమీపంలో పక్షి నమూనా మ్యూజియం ఆకట్టుకుంటుంది.

అలరారుతున్న ఆధ్యాత్మికం



కొల్లేటికోట పెద్దింట్లమ్మ తల్లి



కైకలూరులో మీసాల వెంకన్న స్వామి

నియోజకవర్గంలో ప్రముఖ ఆలయాలు, దర్శనీయ స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. కైకలూరు మండలం కొల్లేటికోటలో క్రీస్తు శకం 11వ శతాబ్దంలో వేంగి–చాళుక్య రాజులు పెద్దింట్లమ్మ దేవస్థానం నిర్మించారు. అమ్మవారు పద్మాసన భంగిమలో దర్శనమిస్తారు. పూర్వం ఇక్కడ 150 రాజ హస్తాల వెడల్పు, 7 నిలువుల లోతు, 3 కోశాల చుట్టు కొలతతో కొల్లేటికోట ఉండేదని చరిత్రకారులు లిఖించారు. దక్షిణ కాశ్మీరంగా పేరుగడించిన కొల్లేరు సరస్సును పూర్వం 'కునాళ' సరస్సు అని పిలిచేవారు. చైనా బౌద్ధమత యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ తన పుస్తకంలో కొల్లేరు సరస్సును మహోన్నత సరస్సుగా అభివర్ణించారు. దండి మహాకవి తన 'దశకుమార చరిత్ర'లో కొల్లేరు సరస్సుతో పాటు సమీప భుజబలపట్నం అధీశుడు తెలుగు భీముడు గురించి రాశారు. తెలంగాణ బోనాల జాతర మాదిరిగా పెద్దింట్లమ్మ జాతరకు లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారు. కొల్లేటికోట దాతల సాయంతో స్థానిక ఎమ్మెల్యే డీఎన్నార్ సమీప జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా భారీ అనివేటి మండపాన్ని నిర్మించారు. అదేవిధంగా కలిదిండిలో పాతాళ భోగేశ్వరస్వామి దేవాలయంలో అత్యంత పురాతనమైనది. ఇక్కడ కోనేరులో హరహర అంటే బుడబుడ మంటూ నీటి బుగ్గలు పైకిరావడం ఇప్పటికీ కనిపిస్తుంది. శివరాత్రి మహోత్సవం ఘనంగా జరుగుతుంది. కైకలూరు శ్యామలాంబ దేవాలయం పూరాతనమైనది. ప్రతి హిందూ కుటుంబంలో ప్రతి తరానికి అమ్మవారు పేరు పెట్టుకోవడం విశేషం. ఇదే గ్రామంలో అత్యంత పురాతమైన వెంకటేశ్వరుని దేవాలయం ఉంది. ఇక్కడ స్వామివారి ముఖంపై కొనతేలిన మీసాలు, బొడ్డులో కత్తి ఉంటుంది. ముదినేపల్లి మండలంలో సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం పేరుగాంచింది. ఇదే మండలం వడాలిలో పూరి జగన్నాథస్వామి దేవాలయం పూరిలో స్వామివారి ఆలయాన్ని పోలి ఉంటుంది.

కళల కాణాచి కైకలూరు

కొల్లేరు అందాలతో పాటు కళలు, కళాకారులకు నియోజకవర్గం పెట్టింది పేరుగా నిలుస్తోంది. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుతో పాటు రాష్ట్రపతి అవార్డు పొందిన మొదటితరం నటుడు బందా కనకలింగేశ్వరరావుది ఆటపాక గ్రామం కావడం విశేషం. అదేవిధంగా నూటొక్క జిల్లాల అందగాడిగా పేరుగడించిన నూతన్ ప్రసాద్, రఘుపతి వెంకయ్య అవార్డు అందుకున్న అన్నపూర్ణ పిక్చర్స్ వ్యవస్థాపకుడు దుక్కిపాటి మధుసూదన రావు, ప్రముఖ నటి ప్రభ, విలనిజంలో పేరు తెచ్చుకున్న అల్లూరి రాజావర్మ, గీతాంజలి డైరెక్టర్ రాజ్‌కిరణ్ నియోజకవర్గానికి చెందిన వారే.

ప్రధాన వనరులు



కైకలూరు నియోజకవర్గం ఆక్వా పరిశ్రమకు పెట్టింది పేరు. రాష్ట్ర స్థూల జాతీయాదాయంలో (జీడీపీ) కలిదిండి మండలం మొదటి స్థానంలో ఉంది. నియోజకవర్గంలో 86 గ్రామాల్లో చేపలు, రొయ్యల సాగు చేస్తున్నారు. కైకలూరు మండలంలో 15,537.51 ఎకరాలు, కలిదిండి మండలంలో 24,990.225 ఎకరాలు, మండవల్లి మండలంలో 17,554.48 ఎకరాలు, ముదినేపల్లి మండలంలో 10,531.09 ఎకరాలు వెరసి 68,613.31 ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. ప్రధానంగా శీలావతి, బొచ్చే, రూప్‌చంద్, పండుగప్ప వంటి చేప రకాలు, వెనామీ వంటి రొయ్యలను ఇక్కడ సాగు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో ఏడాదికి 11.65 లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతుంటే సింహభాగం కైకలూరు కొల్లేరు ప్రాంతాల నుంచి వెళుతోంది. నియోజకవర్గంలో మత్స్యశాఖ ద్వారా రూ.85 లక్షలతో కలిదిండి ఆక్వా హబ్, కైకలూరు రూ.10 లక్షలతో ఫిష్ ఆంధ్ర డైలీ, 15 ఫిష్ ఆంధ్ర మినీ ఫిష్ రిటైల్ ఔట్లెట్లు, వాహనాలు అందించారు. చేప పిల్లల సీడ్ (విత్తనాలు) పంపిణీలో కొల్లేరు ప్రాంతం నంబర్ వన్‌గా ఉంది. ఇక్కడ నుంచి తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, పంజాబ్ తదితర రాష్ట్రాలకు చేపల ఉత్పత్తులతో పాటు చేప పిల్లలను సరఫరా చేస్తున్నారు.

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు..

పథకం	లబ్ధిదారులు	అందిన లబ్ధి (రూ.కోట్లలో)
జగనన్న అమ్మఒడి	24,117	104.65
జగనన్న విద్యాదీవెన	14,359	50.16
జగనన్న వసతి దీవెన	10,785	17.17
వైఎస్సార్ రైతు భరోసా	13,403	55.83
వైఎస్సార్ ఉచిత పంట బీమా	4,284	8.89
సున్నా వడ్డీ పంట రుణాలు (రైతులు, లక్షల్లో)	4,427	72.40
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	11,898	4.87
వైఎస్సార్ మత్స్యకార భరోసా (లక్షల్లో)	299	40.24
వైఎస్సార్ పెన్షన్ కానుక	38,413	369.86
వైఎస్సార్ చేయూత	17,168	78.25
వైఎస్సార్ ఆసరా	48,225	164.94
సున్నా వడ్డీ (డ్వాక్రా)	54,242	11.31
వైఎస్సార్ కాపు నేస్తం	3,634	15.18
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	1,665	4.59
కల్యాణమస్తు/షాదీతోఫా	160	1.08
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	7,765	34.67
వైఎస్సార్ ఆసరా	5,037	3.76
హౌసింగ్ (నేరుగా చెల్లింపు)	6,524	70.25
వైఎస్సార్ బీమా	823	11.92
వైఎస్సార్ వాహనమిత్ర	1,456	4.24
వైఎస్సార్ నేతన్న నేస్తం	164	1.35
జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయిబ్రాహ్మణులు)	1,197	3.22
తెల్లకార్డు దారులకు (ప్రత్యేక కోవిడ్ సాయం)	66,444	6.58
జగనన్న తోడు(వడ్డీ) రూ.లక్షల్లో	3,134	16.30

ఇతర పథకాలు...

ఇంటి స్థలాలు (భూసేకరణ, పరిహారం, చెల్లింపు)	10,446	342.84
జగనన్న విద్యా కానుక	14,336	44.34
బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ	2,988	3.59
జగనన్న తోడు (రుణాలు)	4,834	8.46
జగనన్న గోరుముద్ద	13,959	17.21
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	15,169	26.59
ఇంటింటికి రేషన్	1,79,919	641.91
వైఎస్సార్ కంటి వెలుగు	2,217	4.04
మొత్తం లబ్ధిదారులు	5,83,491	
ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) మొత్తం		: రూ.1,024.203 కోట్లు
పరోక్ష నగదు బదిలీ (నాన్ డీబీటీ) మొత్తం		: రూ.2,113.33 కోట్లు

కైకలూరు.. సమరహోరు

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు కైకలూరు తాలూకాలో నేటికీ చిరస్మరణీయంగా నిలుస్తున్నాయి. ఈ ప్రాంత నాయకులు బ్రిటిష్ ఫిరంగులకు రొమ్ము చూపి పోరాట పటిమను ప్రదర్శించారు. జాతిపిత మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో నడిరోడ్డుపై ఆందోళన చేసి కైకలూరు జైళ్లలో మగ్గారు. బ్రిటిష్ పాలకులు నిర్మించిన కట్టడాలు ఇప్పటికీ ఉన్నాయి. కైకలూరు తాలూకాలో ఘంటా పేరయ్య, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, మాగంటి సత్యనారాయణ, రుద్రరాజు సత్యనారాయణరాజు, చిర్రవూరి అచ్యుతరామయ్య, పొన్నూరు శ్రీరామచంద్రుడు, మేక తిరుపతయ్య, గుంటూరు రాందాసు వంటి స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు పొందారు.

నియోజకవర్గ స్వరూపం



జిల్లాల పునర్విభజనలో భాగంగా కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో విలీనమైంది. పూర్వం కృష్ణా జిల్లాలో భాగంగా ఉండేది. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి అనే నాలుగు మండలాలు ఉన్నాయి. మొత్తం నియోజకవర్గ విస్తీర్ణం 1,74,803.62 ఎకరాలు. ఉత్తరాన ఉండి (పశ్చిమగోదావరి జిల్లా), దక్షిణాన గుడివాడ (కృష్ణాజిల్లా), తూర్పున పెడన (కృష్ణా జిల్లా), పడమర ఏలూరు (ఏలూరు జిల్లా) నియోజకవర్గాలుగా ఉన్నాయి.

ఓటర్ల వివరాలు

ప్రస్తుతం నియోజకవర్గ మొత్తం ఓటర్లు	పురుషులు	మహిళలు	ఇతరులు
2,05,604 లక్షలు.	1,01,196	1,04,404	4

నియోజకవర్గ జనాభా

పురుషులు	మహిళలు	మొత్తం
1,30,896	1,30,491	2,61,387

నియోజకవర్గంలో మండలాల వారీగా ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
కైకలూరు	29,527	30,671	02	60,200
కలిదిండి	28,114	28,701	00	56,815
మండవల్లి	19,260	19,952	00	39,212
ముదినేపల్లి	24,295	25,080	02	49,377
మొత్తం	1,01,196	1,04,404	04	2,05,604

క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లిలో మజ్జిగ చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ ఇటీవల అస్వస్థతకు గురికాగా సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకుడు శొంఠి కుమారస్వామి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేయగా స్వాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఎమ్మెల్యే క్షేమంగా ఉన్నారన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన కుమారస్వామి అభినందనీయుడన్నారు. ఎంపీపీ ఎత్య నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు విష్ణువర్ధన్, రామకృష్ణ, వీరారెడ్డి, సాక్షి సాయిబాబు, రాజేష్, రాజా, పండు, రాము, ఏసు, నాని, సతీష్, పృథ్వీ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి

మండవల్లి: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ప్రజలంతా ఆశీర్వదించాలని సర్పంచ్ పెరుమాళ్ల పద్మ, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ కోరారు. మండలంలోని పెరికెగూడెం శివారు కొత్తూరులో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకుకు పెరుమాళ్ల సత్యనారాయణ, వెంకటేశ్వర రెడ్డి, కొండారెడ్డి, బావిశెట్టి చినస్వామి, దావు వెంకన్న, హరికృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



మండవల్లి మండలం లింగాలలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి



కోరుకొల్లులో ప్రచారం చేస్తున్న శ్రీఅనుపమ, నాయకులు

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ చిన్న కోడలు దూలం స్వాతి ఆదివారం మండలంలోని లింగాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు నాయనబాబు, సొసైటీ అధ్యక్షుడు గరికపాటి రామ్మోహనరావు, ఆలయ చైర్మన్ గాజులపాటి యశోధనరావు, బొమ్మిశెట్టి శేషు, బాషా, టి. లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

కలిదిండిలో..

కలిదిండి: జగనన్నతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా కోరుకొల్లు సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవి కుమార్, వైస్ సర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, వలవల చిన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథికే పట్టం కట్టాలి

ముదినేపల్లి రూరల్: అనేక సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తూ పేదల కళ్లల్లో వెలుగులు నింపుతున్న సంక్షేమ సారథి, ముఖ్యమంత్రి జగనన్నకే ఈ ఎన్నికల్లో తిరిగి పట్టం కట్టాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని కాకరవాడ శివారు దేవరం గ్రామం ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. వడాలిలో సర్పంచ్ మరీదు దుర్గశ్రీ, వైఎస్సార్ సీపీ నాయకుడు ఈడే వెంకటేశ్వరరావు, మరీదు హనుమంతు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కైకలూరు అసెంబ్లీ, ఏలూరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులుగా వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కొల్లేరుకు పూర్వ వైభవం జగన్‌తోనే సాధ్యం



పెనుమాకలంకలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

మండవల్లి: కొల్లేరు గ్రామాలకు గత వైభవం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. శ్రీరాంనగర్, పెనుమాకలంక కొల్లేరులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, మాజీ సర్పంచ్ విజయ్‌బాబు, నాయకులు వెంకన్న, నారాయణరావు, బలే నాగరాజు, అబ్రహాంలింకన్, నారాయణ, అనిల్, ప్రసాద్, చావల రజిని, బత్తిన వాసు పాల్గొన్నారు.

జనసేన నేత చక్రపాణి వైఎస్సార్ సీపీలో చేరిక



కైకలూరులో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నేత చక్రపాణి

కైకలూరు: కోరుకొల్లు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చెన్నంశెట్టి చక్రపాణి ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో ఆదివారం చేరారు. కైకలూరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు చెన్నంశెట్టి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుమారుడు వినయ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని చక్రపాణి చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఉప సర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, సోమేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ చన్నంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు పోకల దేవేంద్ర గోపాల కృష్ణ, పూసల బాలు, చెన్నంశెట్టి ఫణి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఆశీస్సులు అందజేయాలి

మండవల్లి: రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు జనాశీస్సులు అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసివిజయం చేకూర్చాలని ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి దూలం వీరకుమారి కోరారు. భైరవపట్నంలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు.

ఉనికిలిలో..

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని సర్పంచ్ ఇమ్మడి అన్నమ్మ అన్నారు. మండలంలోని ఉనికిలిలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఆదివారం సర్పంచ్ దంపతులు ప్రచారం నిర్వహించారు. నున్న ప్రకాష్, కొరపాటి అనీల్, తలంకూరి వెంకటరత్నం, కారే బన్ను పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం మైనార్టీ జిల్లా సెల్ కార్యదర్శి షేక్ రఫీ పేర్కొన్నారు. కైకలూరు తాలూకా సెంటర్, కాల్వగట్టు ఏరియాల్లో వారు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు గాలిబ్‌బాబు, జగన్నాథం, ముస్లిం నాయకులు కలిదిండి రెహ్మాన్, అబ్దుల్ అలీమ్, అబ్దుల్ కమల్ నాజల్, ఎస్‌డీ.బాషా, ఆసనీఖాన్, మహమ్మద్ కరీముల్లా, అమీర్, జుబీర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలి

కైకలూరు: ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు కూనవరపు సతీష్ చెప్పారు. ఆటపాక గ్రామంలో లక్ష్మీనగర్, కాలువ గట్టు ప్రాంతాల్లో సతీష్‌తోపాటు పార్టీ శ్రేణులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు కుమ్మరికుంట మదన్, రెగిసెట్టి రాము, కల్యాణ్, కొమ్ముల రమేష్ బాబు, రాజశేఖర్, అనిల్, నాగూర్‌బీ, నసిమా, సురేఖ, అలేఖ్య, సుల్తానా, సత్యవతి, సంధ్య, రాణి, కేజీయా పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు కైలే ఎన్నికల ప్రచారం

పమిడిముక్కల: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించను న్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తెలిపారు. పమిడి ముక్కల, కృష్ణాపురం, పెనుమత్స, నారాయణ పురం, మేడూరు గ్రామాల్లో ప్రచారం చేయను న్నట్లు పేర్కొన్నారు.

యనమలకుదురులో ప్రత్యేక పూజలు



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలిం గేశ్వరస్వామివారి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీ మహానందీ శ్వరస్వామి వారికి అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో అర్చన జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు సంగా నరసింహారావు పాల్గొ న్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి

మండవల్లి: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ప్రజలంతా ఆశీర్వదిం చాలని సర్పంచ్ పెరుమాళ్ల పద్మ, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ కోరారు. మండలంలోని పెరి కెగూడెం శివారు కొత్తూరులో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)కు రెం డు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయ కుకు పెరుమాళ్ల సత్యనారాయణ, వెంకటేశ్వర రెడ్డి, కొండారెడ్డి, బావిశెట్టి చినస్వామి, దావు వెం కన్న, హరికృష్ణ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లిలో మజ్జిగ చలి వేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వర రావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎ న్నార్ ఇటీవల అస్వస్థతకు గురికాగా సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ వైఎ స్సార్ సీపీ నాయకుడు శొంఠి కుమారస్వామి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేయగా స్వాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఎమ్మెల్యే క్షేమంగా ఉన్నారన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కుమా రస్వామి అభినందనీయుడని కొనియాడారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, మద్రివాడ వీరారెడ్డి, సాక్షి సాయి బాబు, తాడంకి రాజేష్, బేతు రాజా, యడవల్లి పండు, కొత్త రాము, ఏసు, కొల్లి నాని, దివి సతీష్, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

న్యాయవాది నరసారెడ్డి మృతి



గుడివాడ టౌన్: ప్రముఖ న్యాయవాది, వ్యాపారవేత్త తుమ్మూరు వెంకట నర సారెడ్డి(60) శుక్రవారం రాత్రి మృతిచెందారు. న్యాయవాదిగా పనిచేస్తున్న ఆయన స్థానిక కేటీ ఆర్ మహిళా కళాశాల సెక్రటరీగా వ్యవహరిస్తు న్నారు. పట్టణానికి చెందిన సింధూర థియేటర్ భాగస్వామిగా వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు. ఆయనకు భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. నరసారెడ్డి అంత్యక్రియలు సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పాముకాటుకు గురై యువకుడి మృతి

కంకిపాడు: పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆది వారం కేసు నమోదైంది. ఎస్‌ఐ డి.సందీప్ తెలి పిన కథనం మేరకు.. మండలంలోని కోల వెన్ను గ్రామానికి చెందిన ముగడ గంగులు కుటుంబం జీవిస్తోంది. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గంగులుకు కుమారుడు, కుమార్తె సంతానం కలరు. కుమారుడు లోకేష్(17) ఉయ్యూరు లోని ఓ ప్రైవేటు కాలేజ్‌లో ఇంటర్ విద్యనభ్య సించాడు. సెలవులు కావటంతో ఇంటివద్దే ఉం టున్నాడు. ఈ నెల 4న గంగులు తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో లోకేష్ తన తండ్రికి ఫోన్ చేసి ఇం ట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని పాము కాటు వేసిందని చెప్పాడు. వెంటనే గం గులు ఇంటికి వచ్చి లోకేష్‌ను వైద్యం నిమిత్తం కంకిపాడు సీహెచ్‌సీకి తీసుకొచ్చాడు. మెరుగైన వైద్యం నిమిత్తం అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజా మున లోకేష్ మృతి చెందాడు. ఆస్పత్రి వర్గాల సమాచారంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సందీప్ తెలిపారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్‌దే విజయం



ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న కైలే అనిల్‌కుమార్



ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

మొవ్వ: రానున్న ఎన్నికలు పెత్తందారులకు.. పేదలకు జరిగే యుద్ధం లాంటివని, ఈ ఎన్నికల్లో పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మొవ్వ మండలం బార్లపూడి, గూడపాడు, మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, కోసూరు, పెదముత్తేవి, కొండవరం, కాజ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కై లే అనిల్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఎమ్మెల్యే వెంట ర్యాలీలో యువత మండు టెండను సైతం లెక్క చేయకుండా ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలు ఎమ్మెల్యేకు అడుగడు గునా బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం తదితర సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైఎ స్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘ వరావుతో పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి



కుమ్మమూరులో ప్రచారం చేస్తున్న కైలే జ్ఞానమణి



కనుమూరులో ఓ వృద్ధురాలికి ఈవీఎంలో ఓటు ఎలా వేయాలో చెబుతున్న ఎమ్మెల్యే సోదరి అనిత



పామర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత

తోట్లవల్లూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి విజ్ఞప్తి చేశారు. మండలంలోని కుమ్మమూరులో ఆమె ఆది వారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగా లంటే మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అని ల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సిం హాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూల్పూరి హరీష, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడ కుదురు రాజేంద్ర, సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వ రరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతలపూడి సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు వల్లూరు శశి, వీరంకి రాము, గీరా రాణి పాల్గొన్నారు.

మరొక అవకాశం ఇవ్వండి

కనుమూరు(పామర్రు): రానున్న ఎన్నికల్లో వైఎ స్సార్ సీపీకి మరొక అవకాశం ఇచ్చి జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి కైలే అనిత పేర్కొన్నారు. మండలంలోని కనుమూరు గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అం దరూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీని ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌రావును గెలిపిం చాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామంలోని ఓ వృద్ధురాలికి ఈవీఎంలో ఓటు ఏ విధంగా వేయాలో అవగాహన కల్పించా. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం విశ్వనాథ శర్మ, వైఎస్సార్ సీపీ నాయకులు కొడాలి సురేష్, అంబేద్కర్, వై.రవీం ద్రబాబు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: పామర్రులోని 11వ వార్డులో ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్ సతీమణి కై లే అమృత ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొన సాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. కార్య క్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, కాకొల్లు రాజ్యలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఆర్బీకే మండల అధ్య క్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ ఆర్. శాంతకు మారి, వార్డు మెంబర్లు మద్రిడ్డి రమాదేవి, నవుడు శ్రీలక్ష్మి, నాయకులు నందిపాటి సాంబిరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, ధనాల కృపావతి, మద్రెడ్డి అంజిరెడ్డి, సింహాచలం పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ రావాలి



పమిడిముక్కల: సంక్షేమ పథకాలు కొనసాగా లంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా రావాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీ మణి హేమలీనా పేర్కొన్నారు. మండలంలోని అలీనగీపాలెంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మహిళా సంక్షేమానికి సీఎం జగన్‌మో హన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశే ఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమా ర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మం డల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఎంపీ టీసీ మీర్జా సజ్జాద్ అలీ, కోఆప్షన్ సభ్యుడు దియానత్ అలీ, కుమేల్ పాల్గొన్నారు.

కొల్లేరుకు పూర్వ వైభవం జగన్‌తోనే సాధ్యం



మండవల్లి: కొల్లేరు గ్రామాలకు గత వైభవం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. శ్రీరాంనగర్, పెనుమాకలంక కొల్లే రులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎ న్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిం చారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వర రావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, ఎం పీటీసీ సభ్యుడు వెంకటరమణ, మాజీ సర్పంచ్ విజయ్‌బాబు, నాయకులు వెంకన్న, నారాయ ణరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం

గణపేశ్వరం(నాగాయలంక): మండల పరిధిలోని గణపేశ్వరంలో ప్రాచీన చారిత్రిక ప్రసిద్ధిగల శ్రీదుర్గా–గణేశ్వరస్వామి, శ్రీపార్వతీ – సంగమేశ్వరస్వామి వార్ల కల్యా ణోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ఆరంభ మయ్యాయి. కార్యనిర్వహణాధికారి సీహెచ్. సుధాకరరావు పర్యవేక్షణలో అర్చకులు పి.నా గవెంకట సాయిశర్మ, పోతుకూచి సత్యనారా యణ బ్రహ్మత్వంలో తొలుత పుణ్యాహవాచన, గణపతిపూజ తదితర విశేష కార్యక్రమాలు జరి పారు. తదుపరి దుర్గా–గణేశ్వరస్వామి, పార్వ తీ–సంగమేశ్వరస్వామి వార్లను పెండ్లికుమా రుడు, పెండ్లికుమార్తెను చేశారు. అనంతరం కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన నేత చక్రపాణి వైఎస్సార్ సీపీలో చేరిక



కైకలూరులో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నేత చక్రపాణి

కైకలూరు: కోరుకొల్లు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చెన్నంశెట్టి చక్రపాణి ఆ పార్టీని వీడి వైఎ స్సార్ సీపీలో ఆదివారం చేరారు. కై కలూరు పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు చెన్నంశెట్టి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దూలం నాగే శ్వరరావు(డీఎన్నార్) కుమారుడు వినయ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని చక్రపాణి చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఉప సర్పంచ్ చన్నం శెట్టి నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నర సయ్య, సోమేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ చన్నంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు పోకల దేవేంద్ర గోపాల కృష్ణ, పూసల బాలు, చెన్నంశెట్టి ఫణి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఆశీస్సులు అందజేయాలి

మండవల్లి: రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు జనాశీ స్సులు అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసివి జయం చేకూర్చాలని ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి దూలం వీరకుమారి కోరారు. భైరవపట్నంలో ఆది వారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు.

ఉనికిలిలో..

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్య ర్థులను గెలిపించాలని సర్పంచ్ ఇమ్మడి అన్నమ్మ అన్నారు. మండలంలోని ఉనికిలిలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఆదివారం సర్పంచ్ దంపతులు ప్రచారం నిర్వహించారు. నున్న ప్రకాష్, కొరపాటి అనీల్, తలంకూరి వెంకటరత్నం, కారే బన్ను పాల్గొ న్నారు.

కైకలూరులో..

కైకలూరు: ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కు మార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం మైనార్టీ జిల్లా సెల్ కార్యదర్శి షేక్ రఫీ పేర్కొన్నారు. కైకలూరు తాలూకా సెంటర్, కాల్వ గట్టు ఏరియాల్లో వారు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు గాలిబ్‌బాబు, జగన్నాథం, ముస్లిం నాయ కులు కలిదిండి రెహ్మాన్, అబ్దుల్ అలీమ్, అబ్దుల్ కమల్ నాజల్, ఎస్‌డీ.బాషా, ఆసనీఖాన్, మహ మ్మద్ కరీముల్లా, అమీర్, జుబీర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలి

కైకలూరు: ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికా రంలోకి రావాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు కూనవరపు సతీష్ చెప్పారు. ఆట పాక గ్రామంలో లక్ష్మీనగర్, కాలువ గట్టు ప్రాం తాల్లో సతీష్‌తోపాటు పార్టీ శ్రేణులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు కుమ్మరి కుంట మదన్, రెగిసెట్టి రాము, కల్యాణ్, కొమ్ముల రమేష్ బాబు, రాజశేఖర్, అనిల్, నాగుర్‌బీ, నసిమా, సురేఖ, అలేఖ్య, సుల్తానా, సత్యవతి, సం ధ్య, రాణి, కేజీయా పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక నూజివీడురో డ్డులోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆది వారం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు వ్రతానికి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ కాకాని వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ కాకాని అరుణ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించిన భక్తు లకు ఉచితంగా పూజా సామగ్రిని అందజేశారు.



ఆలయ అర్చకుడు చక్రవధానుల సీతారామా చార్యులు నేతృత్వంలో శ్రీరమా సహిత సత్యనారా యణస్వామి వ్రతాన్ని నిర్వహించారు.

హోమ్ ఓటింగ్‌లో 53 ఓట్ల వినియోగం



ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గం లో నాల్గవ రోజైన ఆది వారం హోమ్ ఓటింగ్‌లో 53 ఓట్లు పోల్ అయ్యాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబం ధనల ప్రకారం 85 ఏళ్లు నిండిన వృద్ధులు, 40 శాతం పైబడిన అంగవైక ల్యం చెందిన వారికి హోమ్ ఓటింగ్‌కు అనుమతి ఇచ్చారు. పెనమలూరులో మొత్తం 374 హోమ్ ఓట్లు ఉన్నాయి. ఈ నెల 2న ప్రారంభమైన ఓటింగ్‌లో మొదటి రోజు 76 ఓట్లు, 3న 112 ఓట్లు, 4న 105 ఓట్లు, ఆదివారం 53 ఓట్లు పోల్ అయ్యాయి. ఇంకా 28 హోమ్ ఓట్లు పోల్ కావాల్సి ఉందని ఏఆర్వో ప్రసాద్ తెలిపారు. సోమవారం కూడా హోమ్ ఓటిం గ్ కొనసాగుతోందని చెప్పారు.

సంక్షేమమే జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం

మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు



సమావేశంలో మాట్లాడుతున్న మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావు

గుడ్లవల్లేరు: ప్రజల సంక్షేమం, అభివృద్ధి తమ పార్టీ లక్ష్యం అని మచిలీపట్నం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం గుడ్లవల్లేరులో వైఎస్సార్ సీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమం అంటే ఏంటో ప్రజ లకు తెలియజేసిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇందుకు ఆయన విడుదల చేసిన మేనిఫెస్టో నిదర్శనమన్నారు. పేదల ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతోనే ఆరోగ్య పరి మితిని రూ. 25 లక్షలకు పెంచారని తెలిపారు. మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా కార్యకర్త లకు వివరించి పార్టీ విజయానికి ప్రతిఒక్కరూ కృ షి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గుడ్లవల్లేరు మండల ఇన్‌చార్జి పాలేటి చంటి, మం డల అధ్యక్షుడు సాయిన రవి, బూత్ కన్వీనర్ నాగు, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ సుజాత, డాక్టర్ ప్రభాకర్, గుదే రవి తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నాని ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం



ప్రచారంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కొడాలి నాని, సింహాద్రి చంద్రశేఖరరావు



కొడాలి నానికి పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న అభిమానులు

గుడివాడరూరల్: మండలంలోని దొండపాడు, మోటూరు, సైదేపూడి, శ్రీకాళహస్తి కాలనీల్లో గుడివాడ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. దొం డపాడు గ్రామం వద్ద ప్రచారం ప్రారంభమవగా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ సింహాద్రి, కొడాలి నానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు గజమాల లతో ఘన స్వాగతం పలికాయి. గ్రామగ్రామాన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: పట్టణానికి చెందిన వడ్డెర సం ఘీయులు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో వైఎ స్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమం తరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారం రోజుల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నచ్చి కొడాలి నానికి మద్దతుగా స్థానిక దనియాలపేట, పాటిమీద ప్రాంతాలకు చెందిన వడ్డెర సం ఘీయులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బల హీన వర్గాలకు సంక్షేమాన్ని అందించాలనే పాలన చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎం కావాలనేది పేదల ఆకాంక్ష అన్నారు. అందుకే దళితులు, బీసీలు, ఎస్టీలు అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. ఒరుసు రాంబాబు, పెద్ది రాజు, మహాలక్ష్మి, లక్ష్మీ భవాని తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



గుడివాడలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఉద్యోగులు

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల్లో జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 1,111 మంది ఉద్యోగులు పోలింగ్‌లో పాల్గొనాల్సి ఉండగా 914 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి పి.పద్మావతి తెలిపారు. అనివార్య కార ణాల వలన పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించు కోలేక పోయినవారు ఈ నెల 6, 7 తేదీల్లో ఆర్డీఓ కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియో గించుకోవచ్చని ఆమె తెలిపారు.

పామర్రులో..

పామర్రు: పామర్రు(ఎస్సీ)–77వ నియోజకవ ర్గంలో ఆదివారం రెండో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు పామర్రు రిటర్నింగ్ అధికారి బూసి శ్రీదేవి తెలి పారు. స్థానిక ఎస్‌కేఆర్‌ఆర్ జెడ్పీ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆమె పరి శీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం ఏపీవోలు 768 మంది ఉండగా వీరిలో 726 మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్‌ను విని యోగించుకున్నారని తెలిపారు. ఆర్వో స్టాఫ్ మొత్తం 142 మంది ఉండగా, వీరిలో 15 మాత్రమే ఓటుహక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో మొత్తం 167 మం ది ఉండగా, వీరిలో 29 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మొత్తం 770 మంది తమ పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్య ర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ చిన్న కోడలు దూలం స్వాతి ఆదివారం మండలంలోని లింగాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు నాయనబాబు, సొసైటీ అధ్యక్షుడు గరిక పాటి రామ్మోహనరావు, ఆలయ చైర్మన్ గాజుల పాటి యశోధనరావు, బొమ్మిశెట్టి శేషు, బాషా, టి లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

కలిదిండిలో..

కలిదిండి: జగనన్నతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎ న్నార్) పెద్ద కోడలు శ్రీఅనుపమ అన్నారు. సార్వ త్రిక ఎన్నికల ప్రచారం భాగంగా కోరుకొల్లు సచివా లయ పరిధిలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇం టింటి ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కై కలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరారు. కార్య క్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవి కుమార్, వైస్ సర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, వలవల చిన్న, ప్రసాద్ పాల్గొన్నారు.